www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 25, ఫిబ్రవరి 2025 | పేజీలు: 04



# కాంగ్రెస్‌లో సయోధ్య కుదిరేనా?

- చిన్నారెడ్డి, మేఘారెడ్డి ఒకరిపైనొకరు విమర్శలు చేసుకుంటున్న వైనం
- నివ్వెర పోతున్న కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు
- సీఎం వనపర్తి పర్యటన లోపు పరిస్థితులు చక్కబడేనా?



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిల మధ్య సయోధ్య కుదురుతుందా లేదా అన్న సందిగ్ధం రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది. మూడు రోజుల క్రితం నూతనంగా మంజూరైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలోనే చిన్నారెడ్డి, మేఘారెడ్డిలు ఎవరికి వారు యమునా తీరు అన్నట్టు వ్యవహరించారు. అక్కడ



ఇరువురు నాయకులను సముదాయిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (ఫైల్)



2లో..

## అంకితభావంతో ప్రజాసేవలో తరించాలి

# చిన్నారెడ్డి హఠావో.. కాంగ్రెస్ బచావో నినాదం తెస్తాం..

## గోపాల్‌పేట మాజీ ఎంపీపీ ప్రభావతి హెచ్చరిక



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న అభివృద్ధికి అడ్డు తగిలితే చిన్నారెడ్డి హఠావో.. వనపర్తి కాంగ్రెస్ బచావో అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని గోపాల్పేట మాజీ ఎంపీపీ ప్రభావతి హెచ్చరించారు. తన భర్త సత్యశీలారెడ్డిపై ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. సోమవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి 14 నెలల కాల వ్యవధిలోనే వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి 850 కోట్ల నిధులు తెచ్చారని గుర్తు చేశారు.

# కాంగ్రెస్‌లో సయోధ్య కుదిరేనా?

(మొదటిపేజీ తరువాయి..)




అసలేం జరుగుతుందో తెలియకపోవడంతో ఇరువురు నాయకులు ఎవరి వాదనలు వారు వినిపిస్తూ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో, రాజకీయ వర్గాలను విస్మయానికి గురి చేశారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సంబంధిత శాఖ అధికారులు శంకుస్థాపన విషయంలో చిన్నారెడ్డికి ఎందుకు సమాచారం ఇవ్వలేదు.. సమన్వయం ఎందుకు చేయలేదు అనే ప్రశ్నలు తలెత్తుతుండగా అనుభవం ఉన్న చిన్నారెడ్డి మేఘారెడ్డితో ఎందుకు చర్చించలేదు.. అధికారులతో ఎలా ముందుకు వెళుతున్నారనే విషయంలో సమీక్ష ఎందుకు చేయలేదని ఎవరికీ అంతు పట్టడం లేదు. ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని ఆరోపిస్తుండగా చిన్నారెడ్డి అభివృద్ధిని కాదు అభివృద్ధి పేరుతో జరుగుతున్న అవినీతిని అడ్డుకుంటున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇలా ఎవరికి వారు సోషల్ మీడియా వేదికగా, విలేకరుల సమావేశంలో ఎవరికి వారు గొంతెత్తుతుండడంతో రోజురోజుకు పరిస్థితులు ఎటు దారితీస్తాయో ఎప్పుడు సయోధ్య కుదురుతుందో ఇరువురి మధ్య సమన్వయం చిగురిస్తుందోననే ప్రశ్నలు క్యాడర్‌ను వేధిస్తున్నాయి. మరో 10, 15 రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి వస్తుండడంతో ఇరువురి నాయకుల మధ్య నెలకొన్న విభేదాలు, సమన్వయ లోపం చక్కబడతాయా.? లేక పరిస్థితి అప్పటివరకు ఇలానే కొనసాగుతుందా.. దీనికి పరిష్కారం రాష్ట్ర నాయకత్వం రంగంలోకి దిగి సరిదిద్దుతుందా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు మరో మూడు నాలుగు నెలల్లో ముంచుకొస్తున్న తరుణంలో ఇప్పటికే గ్రామాల నుండి జిల్లా కేంద్రం వరకు నాయకులు, కార్యకర్తలు రెండు గ్రూపులుగా విడిపోయి ఉన్నారు. తాజాగా స్వయంగా ఇరువురి మధ్య సయోధ్య కుదరని సంబంధం బహిర్గతం కావడంతో కాంగ్రెస్ క్యాడర్ లో గ్రూప్ రాజకీయాలు పెరుగుతున్నాయి. చిన్నారెడ్డినే నమ్ముకొని ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అలాగే మేఘారెడ్డిని నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక సంస్థల్లో తమకే అంటే తమకే టికెట్లు వస్తాయని తమ నాయకుని చేతిలో అంతా ఉందని చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరువురు నాయకులు సమన్వయంతో ముందుకు సాగి గెలిచే నాయకులకు అవకాశాలు కల్పిస్తే పార్టీ మనుగడ సాగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అలా కాకుండా ఒకరిదే పై చేయిగా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో తీవ్ర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా సీఎం సొంత జిల్లా అయిన పాలమూరులో మరీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి చదువుకున్న వనపర్తి లో అనుభవం, అవగాహన ఉన్న ఇరువురి నాయకుల మధ్య సమన్వయం కుదర్చకపోవడం పట్ల స్వపక్షంలో విపక్షమన్నట్లుగా విభేదాలతో వనపర్తి కాంగ్రెస్ ముందుకు నడుస్తోంది. ఈ విభేదాలకు ముగింపు సీఎం పర్యటనతో తెరపడే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.



# చిన్నారెడ్డి హటావో..

## కాంగ్రెస్ బచావో నినాదం తెస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

అనతి కాలంలోనే అంత పెద్ద ఎత్తున నిధులు తేవడంతో చిన్నారెడ్డి భరించలేక కడుపులో కత్తెరలు పెట్టుకొని నాయకులపై ఎడాపెడా విమర్శలు చేయడం తగదన్నారు. నెత్తిన అర్ధ రూపాయి పెడితే పైసకు చెల్లదని, శవాలపై పైసలు ఏరుకునే వ్యక్తి అంటూ తన భర్త సత్యశీల రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన చిన్నారెడ్డిని అరేయ్ నీ వల్లనే ఆర్థికంగా నష్టపోయి భూములు అమ్ముకున్నామని, నువ్వేమో వందల ఎకరాలు ఎలా పెంచుకున్నావంటూ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్ మాట్లాడుతూ చిన్నారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఏడు పదుల వయసులో ఆయనకు ఇక రాజకీయం అవసరం లేదని అన్నారు. ఖిల్లా గణపురం మండలానికి చెందిన సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వర్గంపై లేనిపోని ఆరోపణలు చేసి చిన్నారెడ్డి తన విలువను తగ్గించుకుంటున్నాడని అన్నారు. తమ కుటుంబం కూడా ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉందని తన తండ్రి 25 ఏళ్లుగా చిన్నారెడ్డికి సేవలు అందించినప్పటికీ రాజకీయంగా అణగదొక్కారే తప్ప ముందుకు తెచ్చింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కుమార్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సత్యశీల రెడ్డి, గోవర్ధన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో

## ప్రజాసేవలో తరించాలి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు- ఫిబ్రవరి 24:**

అంకితభావంతో ప్రజాసేవలో తరించాలని పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఇటీవల ఇర్రిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో పాలకుర్తి నియోజకవర్గంలోని లింగాలఘనపూర్ మండలంలో ఉన్న శ్రీమన్నారాయనపురంలోని కెనాల్ క్లీనింగ్ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కెనాల్ ద్వారా సాగునీరు నవాబ్ పేట రిజర్వాయర్‌కి చేరుతుందని అక్కడి నుండి దేవురుప్పుల మండలంలోని పలు గ్రామాలకు కూడా సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలియజేశారు. హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మండల నాయకులతో కలిసి ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడిన విషయం తెలిసిన కొందరు కావాలనే అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడినట్టు బిల్డప్ ఇస్తూ రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని వారు ప్రశ్నిస్తూ అధికారంలో ఉన్నప్పుడు చెయ్యలేని పనులను ఇప్పుడు ఎలా అధికారులతో మాట్లాడి చెప్తున్నారని వారు ప్రజల కోసం నిజమైన సేవలు చేయకుండా ఇతరులు చేస్తున్న పనులను ఉపయోగించి మోసం చేసే విధానాన్ని తప్పుపట్టారని ప్రజలను మోసం చేయడం మాత్రమే కాదు బి ఆర్ఎస్ పార్టీ ఇప్పుడు డప్పులు కొట్టడమే వారి లక్ష్యంగా మారిపోయిందని మండిపడ్డారు.




# మాటేడులో పలు కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

- ఆర్థిక సాయం అందజేత

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 24:**

మాటెడు గ్రామానికి చెందిన దూదిమెట్ల ఐలయ్య రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మాటేడు చెరువులో పడి మృతి చెందిన విషయం తెలుసుకుని ఝాన్సీ రెడ్డి ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతర అదే గ్రామానికి చెందిన యువజన నాయకులు లింగాల మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం చేసినరూ ఈ సందర్భంగా ఆ యొక్క కుటుంబాలను పలకరిస్తూ పరామర్శించి వారికి ధైర్యం చెబుతూ అండగా ఉంటామని భరోసానిస్తూ వారిలో ఝాన్సీ రెడ్డి ధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్రూం కాలనీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా






## -కలెక్టర్, ఎమ్మెల్యేకు కాలనీ వాసుల వినతి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం కాలనీ నాయకులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, సాయిలీల, సుజాత, సింగోటి, వజ్రాల రమేష్, రఘుచారి, బి.రాము, తోట బాలరాజు లు మాట్లాడుతూ అప్పాయిపల్లి, పీర్లగుట్ట, రాజపేట, పెద్దగూడెం, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య, వీధి దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం పేదలకు, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం బెడ్ ఇండ్లు కేటాయించింది కానీ వాటికి కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక అవస్తులు పడుతున్నారని వివరించారు. పెద్దగూడెం గుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించడం వల్ల వారి ఇండ్లలోకి వన్యప్రాణులు సంచరిస్తున్నాయని, ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. పీర్లగుట్ట, పెద్దగూడెం డబుల్ బెడ్రూం కాలనీల్లో ప్రహరీ గోడ నిర్మించాలని, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డులో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించిన వినియోగంలోకి తీసుకురావకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో వీధిలైట్లు, సిసి రోడ్లు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కారానికి తక్షణమే నాలుగు బోర్లు వేయాలని వారి కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కాలనీవాసులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమీర్, నిరంజన్, సురేంద్రబాబు, గన్నోజు రవి కుమారాచారి, వినోద్, చందు, సిద్దయ్య, నరేందర్, గొర్ల రమేష్, భూదేవి, రాములమ్మ, తిరుపతయ్య, పెద్ద కాజా, మైను, నూర్ సమద్, నంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరు

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఫిబ్రవరి 24**

నెల్లికుదురు మండలంలోని సోమవారం మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ ఎం ల్ సీ అభ్యర్థి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన లో భాగంగా స్థానిక నెల్లికుదురు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను లంచ్ టైం లో కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా అభ్యరించారు. తనను చట్ట సభకు పంపిస్తే మోడల్ స్కూల్ ఉద్యోగులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాను అని అలాగే ఇప్పటివరకు గత 12 సంవత్సరాలనుండి పరిష్కారం కానీ సమస్యలు అన్ని పరిష్కారిస్తానని మాట ఇవ్వటం జరిగింది ముఖ్యంగా మోడల్ స్కూల్ ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి అన్ని సౌకర్యాలు 010,హెల్త్ కార్డులు కారుణ్య నియామకాలు నోషనల్ ఇంక్రిమెంట్, ప్రమోషన్లు కల్పించి కొత్త నియామకాలు చేపట్టేలాగా ముఖ్యమంత్రి ని ఒప్పిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి ర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు రఘు రెడ్డి ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# భక్తి ప్రపత్తులతో ప్రజలు ఐక్యమత్యంగా మెలగాలి

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఆధ్యాత్మిక కార్యక్రమాలను గ్రామస్తులు భక్తి ప్రపత్తులతో, ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం పానగల్ మండలం దావాజి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ఆలయంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి, సెంట్రల్ లాక్ ఉద్దేశాన్ని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వోద్దని సూచించారు. గ్రామంలో అందరూ ఐక్యమత్యంతో ఉంటూ సోదరభావంగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో పాన్ గల్ ఎస్సై శ్రీనివాస్ యాదవ్, గ్రహదాత ఏ. నాగేశ్వరరావు గ్రామపెద్దలు యువకులు మహిళలు పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలపై ప్రజలతో మాటామంతీ, వైద్యం





## ఎమ్మెల్యే ఆదేశాలతో ఏడునుతులకు అధికారులు

## వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు

## పాల్గొన్న డిఎంహెచ్ఓ, ఇతర అధికారులు


**కొడకండ్ల(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 24**

మండలంలోని ఏడునూతుల గ్రామంలో వీధి కుక్కల కారణంగా గ్రామస్థులు అనారోగ్యపాలవడంతో, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు 23వ తేదిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జున్ రావుతో ఫోన్ లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు జనగాం జిల్లా డియం,హేస్ఓ డాక్టర్ కె. మల్లిఖార్జున్ రావు, చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ ఆంజనేయులు, డిప్యూటీ డిఎంహేస్ఓ, స్థానిక పశువైద్యుడు డాక్టర్ సుధీర్, ఇతర స్థానిక నాయకులతో కలిసి ఏడునుతుల గ్రామంలో ఇంటింటికి వెళ్లి అనారోగ్య బాధితుల చర్మంపై దద్దుర్లు, ఇతర వైద్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ అనారోగ్య సమస్యకు కారణంగా భావిస్తున్న వీధి కుక్కలకు వచ్చిన దద్దుర్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో మాట్లాడుతూ%ొ%. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాలతో కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామాన్ని పరిశీలించామని, బాధితులతో మాట్లాడి వారికి వైద్యం అందించామని తెలిపారు. చర్మ దద్దుర్ల సమస్య గురించి మాట్లాడుతూ కుక్కలకు సమస్య ఉంది అనే మాట వాస్తవమని, కానీ వాటితో ప్రజలకు ఎటువంటి సమస్య లేదన్నారు. ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,
దూరం, అనుసరించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రతను గురించి అవగాహన కల్పించాం అన్నారు. ఇదే సందర్భంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ సమస్య చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీడీసీ లైబ్రేరియన్ కు పేటెంట్

## లైబ్రరీ డివైస్ రూపకల్పనకు గౌరవం

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ఫ్రిబ్రవరి 24**



ఏఐ సాంకేతికతతో లైబ్రరీ పుస్తకాలను వాయిస్ రూపంలో చదివే డివైజ్ ను రూపొందించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ సాంబారి శ్రీనివాస్ కు పేటెంట్ దక్కింది. పోర్టబుల్ లైబ్రరీ మేనేజ్మెంట్ డివైజ్ ను రూపొందించినందుకు గాను భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుంచి ఆయనకు పత్రం అందింది. పుస్తకాలను రీడ్ చేయడం ద్వారా దానిలోని వివరాలను వేగంగా గ్రహించేందుకు వీలు కలగనుంది. సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. రాములు నుంచి పేటెంట్ పత్రాన్ని శ్రీనివాస్ అనుకున్నారు.

ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....లైబ్రరీ మేనేజ్మెంట్ డివైస్ రూపకల్పన గొప్ప ఆవిష్కరణ అని, దీని ద్వారా పుస్తకాలు చదవడం సులభంగా మారుతుందని తెలిపారు. లైబ్రరీ రంగంలో సాంకేతికతను వినియోగించుకొనే కొత్త విధానాలు రావడం ఆహ్వానించదగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**-పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి**

పెద్ద వంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఫిబ్రవరి 24



బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం తో పాటు బొమ్మ కల్లు, రాజ్ మాన్ సింగ్ తండా, పడమటి తండా, పోచంపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో పలువురు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే పెద్ద వంగర మండల కేంద్రంలోని రాబోల్ శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సంకేపల్లి రవీందర్ రెడ్డి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఒరిగంటి సతీష్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, సీనియర్ నాయకులు ఎండి ముక్తర్ పాషా, తోటకూరి శ్రీనివాస్ పన్నీరు వేణు, బానోత్ వెంకన్న, సంకెపెల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, బొమ్మరాబోయిన రాజు,బండారి వెంకన్న, దంతలపెల్లి ఉపేందర్, వేముల వెంకన్న, దుంపల ఉప్పలయ్య,గద్దల ఉప్పలయ్య సుధాగాని రాంబాబు,లింగమూర్తి వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తదితరులు, ఉన్నారు.

## గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిన్నమల్లై అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ( మంచిర్యాల) ఫిబ్రవరి 24

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు మంచిర్యాల జిల్లాలోని సింగరేణి ఉద్యోగ , కార్మికులను కలిసి ప్రచారం చేసిన నిజామాబాద్,మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి. బీజేపీ మంచిర్యాల మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రావు , బీజేపీ జిల్లా కార్యదర్శి రజనీష్ జైన్, %దీజేవీ% రాష్ట్ర అధికార ప్రతినిధి తుల ఆంజనేయులు, మంచిర్యాల అసెంబ్లీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి చల్ల నారాయణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఫిబ్రవరి 24



కౌడిపల్లి మండల కేంద్రంలోని వెలుమ కన్య గ్రామంలో భారతీయ జనతా పార్టీ చేసినటువంటి పనులు మరియు అభివృద్ధి నీ తెలియజేస్తూ కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, పట్టభద్రుల నియోజకవర్గానికి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించడం మన బాధ్యత అంటూ ప్రచారం చేయడం జరిగింది, ప్రచారానికి ముఖ్య అతిథులుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేష్, ఓ బి సి మోర్చా, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, సభ్యులు రాజు, బాల లింగం, మల్లేశం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిజాంపూర్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట్) ఫిబ్రవరి 24




నిజాంపూర్ గ్రామంలో 2005-2006 వ సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. ఇట్టి కార్యక్రమంలో అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం. ఈశ్వరప్ప ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించి మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనాంతరం విద్యార్థిని, విద్యార్థులు ఉ పాధ్యాయులందరినీ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒకరికొకరు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఉపాధ్యాయులందరూ ఆనాటి తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు. విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటికి కాలం పిల్లల్లో కరువైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ రోజుల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల వెంట పరిగెత్తే వారని నేటి కాలంలో విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు పరిగెత్తుతున్నారని గుర్తు చేశారు. తదనాంతరం అందరూ కలిసి ఆప్యాయతతో రుచికరమైన భోజనాలు చేయడం జరిగింది. తదుపరి ఆటపాటలతో ఇట్టి కార్యక్రమాన్ని ఆనందకరంగా అట్టహాసంగా విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అనుభవాలను పంచుకుంటూ 19 సంవత్సరాల తరువాత మనమందరం కలిసినందుకు చాలా సంతోషాన్ని తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొంటూ అందరిని ఒకే వేదికపై కలిసేలా ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి శ్రీరాములు మరియు తోటి స్నేహితులు అందరూ కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరప్ప, సౌభాగ్య, మహేందర్, రామ కృష్ణ, మరియు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామికి ఘన స్వాగతం

**-కుంభమేళాకు వెళ్ళని భక్తులకు మంత్రోపదేశం చేసిన జలంతో సంప్రోక్షణ.**

**-పోచా రవీందర్ రెడ్డికి ఆశీర్వచనం చేసిన స్వామీజీ.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీ ఆదిత్య పరాశ్రి స్వామి సోమవారం వనపర్తికి వచ్చారు. సామాజిక వేత్త పోచ రవీందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు వనపర్తికి వచ్చిన ఆయనకు పలువురు ఘన స్వాగతం పలికారు. పోచా రవీందర్ రెడ్డి కి చెందిన పెంటగాన్ కార్యాలయంలో ఆయన ఆసీనులై కుంభమేళాకు వెళ్ళని భక్తులకు త్రివేణి సంగమం నుంచి తెచ్చిన జలానికి మలినం తీసి మంత్రోపదేశం చేసి ప్రోక్షణ చేశారు. అనంతరం రవీందర్ రెడ్డితో పాటు ఆయన మిత్ర బృందం స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో యోగా రెడ్డి, జిజే శ్రీను, కంది వెంకటరమణ, సునందన్ గౌడ్, జాత్రు నాయక్, కోళ్ల వెంకటేష్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పిచ్చయ్య, చంద్రాయుడు, మారం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో డెంటల్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు... నల్లా రాధాకృష్ణ**

నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:



సైనిక్ పూరి హిల్ టాప్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డెంటల్ ను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గౌరవ అతిథిగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ హాజరై అపోలో డెంటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్ రెడ్డి, నాచారం దళిత సంఘాల జేఏసీ నాయకుడు కరాటే శ్రీరామ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.